

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్

గురువారం 23 జనవరి 2025 పేజీలు 11


### ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే

# సహించబోము

• మేయర్ గద్వాల్ విజయలక్ష్మి • ఫుడ్ తయారీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన నగర మేయర్ • కల్తీ ఆహార పదార్థాలు తయారు చేస్తే కఠిన చర్యలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కల్తీ, అపరిశుభ్ర ఆహార పదార్థాలు తయారీ చేసి ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడితే సహించబోమని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. బుధవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కూకట్ పల్లి జోన్ పరిధిలోని కుతుబుల్లాపూర్ సర్కిల్ సూరారం ప్రాంతంలో గల పలు పిండి వంటల , స్వీట్ తయారి మిగతా 2లో

### సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా

# కృషి చేయాలి

**బీఆర్ఎస్ శ్రేణులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న వివిధ సంక్షేమ పథకాలు దరఖాస్తు చేసుకు న్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా బీఆర్ ఎస్ కార్పొరేటర్ లు, నాయకులు సమష్టిగా కృాషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన బీఆర్ఎస్ కార్పోరేటర్ లు, నాయకులనుద్దేశించి మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇళ్లు, తెల్లరేషన్ కార్డుల పంపిణీ నిష్పక్షపాతంగా చేపట్టాలని కోరారు.ఇందుకు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహారించాలని ఎమ్మెల్యే సూచించారు. అదే విధంగా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న పేదలు అందరికీ ఆయా సంక్షేమ పథకాలు దక్కేలా పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఆయా సంక్షేమ పథకాలు రాని పేదల చేత, వార్డు సభలలో మళ్ళీ దరఖాస్తు చేయించాలని సూచించా రు. గతంలో దరఖాస్తు చేసుకున్న పేదలకు సంక్షేమ పథకాలు దారి తప్పి అనర్హులకు చేరితే, ప్రజలతో కలిసి ఆ సభలోనే అధికారులను నిలదీయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే విధంగా దరఖాస్తు చేసుకున్న కొంతమంది పేదల పేర్లు జాబితాలో పొందుపర్చలేదని, 100 కు కేవలం 5 శాతం మందికి చొప్పున లబ్ధిదారు లను గుర్తించడాన్ని ఎమ్మెల్యే తప్పుబట్టారు. ఈ సమస్యపై అధికారులను ఎక్కడికక్కడ గట్టిగా నిలదీయాలని పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. అదే విధంగా ప్రతి బూత్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితా ను క్షుణ్ణంగా పరిశీలించి, జాబితాలో లేనివారి పేర్లను ఎందుకు తొలగించారో మిగతా 2లో

## వరద ముంపు సమస్యకు చెక్

### 12.5 కొట్లతో వర్షపు వరద కాలువ నిర్మాణం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఏ పీ ఎస్ సి బి కాలనీ నుండి బైరమల్ గూడా చెరువు వరకు 12.5 కోట్ల నిధులతో వర్షపు నీటి కాల్వను నిర్మించనున్నట్లు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,హస్తినాపురం కార్పోరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. బుధవారం వివిధ శాఖల అధికారులు వివిధ కాలనీల ప్రతినిధులతో కలిసి పనులు చేపట్టనున్న ప్రాంతాన్ని కాలినడకన వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ష నీటి కాలువ మిగతా 2లో

### ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం..

# రోడ్డు ప్రమాదాలు అరికడదాం

**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన ర్యాలీలో పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ**

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం కొండాపూర్ లోని కొత్తగూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగహన ర్యాలీలో కొండా పూర్ ఆర్టిఏ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నవీన్ ,ఎంఈఓ వెంకటయ్య లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మిగతా 2లో



# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించబోము





**మొదటి పేజి తరువాయి :** కేంద్రాలను ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా మేయర్ ఆయా షాప్లో తయారు చేసి అమ్మకానికి ఉన్న నాణ్యతలేని సరుకులను, అపరిశుభ్ర వాతావరణములో తయారు చేస్తున్న పిండి వంటకాలు, ఆహార పదార్థాల తయారీలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడాన్ని గుర్తించారు. పిండి, పప్పులు, తదితర సరుకుల పై తయారు తేదీ, ఎక్స్పైరీ తేదీ లేకపోవడాన్ని గమనించి, నిల్వలకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘనల పై ప్రశ్నించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, కాలపరిమితి ముగిసిన సరుకులు నిల్వ చేయడం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యతని అన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు కొని తింటూ పిల్లలు, పెద్దలు ఫుడ్ పాయిజనింగ్ కు, అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బయటి ఫుడ్ తినే టప్పుడు ఆలోచించాలని సూచించారు. నాణ్యతలేని సరుకుల అమ్మకంపై జిహెచ్ఎంసి కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార పదార్థాల అమ్మకాన్ని నిరోధించేందుకు ఈ తనిఖీలు కొనసాగుతాయని మేయర్ తెలిపారు. ఇలాంటి వస్తువులు వినియోగించుకునే సందర్భంలో ప్రజలు ఆలోచించాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారుఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ హెల్త్ పంకజ, జిహెచ్ఎంసి ఫుడ్ సహాయ కంట్రోల్ ముత్యం రాజు, ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మి కాంతం, చీఫ్ సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలు అరికడదాం

**మొదటి పేజి తరువాయి :** జెండా ఊపి ర్యాలీని నిర్వహించారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని.. ట్రాఫిక్ నియమాలు పాటించాలని పేర్కొన్నారు. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని.. మన ప్రాణాలతో పాటు... ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోగలమని సూచించారు. రహదారి భద్రతా నియమాలను పాటించాలి. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని,ప్రయాణంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కలిగి ఉం డాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ము దిరాజ్, నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చాంద్ పాషా, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, నర్సింహ సాగర్, సత్యం గౌడ్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలి





**మొదటి పేజి తరువాయి :** ప్రజల సమ క్షంలోనే అధికారులను నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు సూచించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులను తప్పుదోవ పట్టించి జాబితాను తారు మారు చేసే ప్రయత్నం చేస్తారని బీఆర్ఎస్ కార్పొరే టర్లు, నాయకులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా అధికారులు పారదర్శకంగా పని చేయాలని, లేకుంటే ఈ సమస్యను తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునే విధం గా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశాంతి రెడ్డి, రావుల అంజయ్య, కరం చంద్, జగదీష్ గౌడ్,బద్దం పరశురాం రెడ్డి, మురుగేశ్, అమీనుద్దీన్, లక్ష్మణ్ యాదవ్, వాసాగోని శ్రీనివాస్ గౌడ్, సిద్దిరాములు, డోలి రమేష్, చిన్న యాదవ్, డిల్లీపరమేశ్, శోభన్ బాబు, శేఖర్ గౌడ్, తుపాకుల జనా ర్దన్, సంతోష్ నాయుడు, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలకులకు అధికారులకు సమన్వయ లోపం : కార్పొరేటర్ రోజాదేవి రంగారావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పాలకులకు అధికారులకు సమన్వయ లోపమా లేకపోతే ప్రజలను మభ్యపెట్టడానికి ప్రకటనలు చేస్తున్నారా అంటూ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణ అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించగా, బుధవారం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు వార్డ్ ఆఫీస్ కి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఏ అధికారి లేకపోవడంతో వారికి ఫోన్ చేసి మాట్లాడగా వారికి దరఖాస్తుల స్వీకరణకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని చెప్పారని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వాణిజ్య మాధ్యమాల్లో కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు 21/1/2025 నుండి 24/2/2025 శుక్రవారం వరకు వారి వారి డివిజన్లోని వార్డ్ ఆఫీసులలో స్వీకరించబడునని ప్రకటించారు. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలందరూ తమ తమ దరఖాస్తులు ఇవ్వడానికి వార్డ్ ఆఫీస్ కి చేరుకోగా అక్కడ అధికారులు మాత్రం తమకు దరఖాస్తులు స్వీకరించమని ఎలాంటి సూచనలు అందలేదని ప్రజలను తిప్పి పంపిస్తున్నారని తెలిపారు. పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి ఆచరణకు ఎటువంటి సంబంధం లేకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్



ప్రభుత్వం చెప్తున్న ప్రజా పాలన ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు కూడా కేవలం 40 శాతం మాత్రమే ఎంట్రీలు అవడంతో ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతూ అయోమయంలో ఉండగా ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు విషయంలో స్పష్టతలేని ప్రకటనలు చేయడం ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారు అని అన్నారు.

# వరద ముంపు సమస్యకు చెక్

**మొదటి పేజి తరువాయి :** నిర్మాణంతో ఈ ప్రాంతంలో రాబోయే కాలంలో వర్షపు నీటి సమస్య ఉండదన్నారు. రెడ్డి కాలనీ నుండి కేకే గార్డెన్ వందనపురి వెనుక భాగం వరకు వర్షం నీటి కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు. ఇట్టి పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. పనులు పూర్తయితే డివిజన్లో చాలా ప్రాంతాల్లో వర్షం నీటి సమస్య ఉండదు అన్నారు. కేకే గార్డెన్ వెనుక భాగం నుండి వందనపురి కాలనీ వరకు ప్రైవేటు వ్యక్తుల ప్లాట్ల నుండి వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పనులు త్వరలో ప్రారంభించి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక కాలనీలవాసులు జోనల్ కమిషనర్ కార్పొరేటర్ ను కోరారు. ఏపీ ఎస్ ఈ బి కాలనీ నుండి బైరామ్మలు కూడా చెరువు వరకు నిర్మించబోయే వర్షం నీటి కాల్వ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి జిహెచ్ఎంసి ఇస్లావత్ నాయక్, వెంకట కిరణ్ రెడ్డి, కార్తీక్ ,మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ సౌధ రీజనల్ సెక్రెటరీగా పూజల సుమధురి

## నియామక పత్రాన్ని అందజేసిన యూనియన్ అధ్యక్షులు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి




ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్లో విద్యుత్ సౌదా రీజినల్ సెక్రెటరీగా పూజల సమధురి ఎన్నికయ్యారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష్యులు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి బుదవారం సుమధురికి నియామక పత్రాన్ని అందజేసిన అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్కో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలి అలాగే యూనియన్ బలోపేతానికి నాయకులు చేపడుతున్న కార్యక్రమాలకు అండగా నిలువాలని సూచించారు. సమధురి మాట్లాడుతూ నాకు ఉన్న అనుభవంతో అలాగే యూనియన్ నాయకుల సలహాలు తీసుకొని శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలుపుతూ యూనియన్ నేతలు వజీర్, శ్రీనివాస్ రెడ్డి, నగేష్ కు సుమధురి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు సిరా ఆనంద్, బండారి నగేష్ , చెన్మయి శైలజ, దామెర శ్రీనివాస్, అబ్దుల్ ఖాదర్, అభిలాష్ , రామకృష్ణ రాజు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీసీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



సనత్నగర్,మేజర్ న్యూస్: తెలంగాణ పీసీబీ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లాంఛనంగా జరిగింది. సనత్నగర్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పీసీబీ సభ్య కార్యదర్శి రవి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీవత్సవ్,కృపానంద్,చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి.రఘు,సీనియర్ అధికారులు,జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.సత్యనారాయణ రావు,హనుమంత రెడ్డి,వినయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజి పొంగి రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కాలనీలో పెరిగిన హోటళ్ల వల్ల డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.కాగా త్వరితగతిన డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేసి, మంచి నీటి సమస్యను మెరుగుపర్చాలని ఎమ్మెల్యే ను కాలనీ వాసులు కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు ,కావాల్సిన మౌళిక సదుపాయాలు,వంటివి,పెండింగ్ లో ఉన్న పనులపై వివరణ,అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ కెవిఎస్ రాజు,డీఈ శ్రీదేవి, ఏఈ ప్రశాంత్ జలమండలి అధికారులు డీజీఎం శరత్ రెడ్డి ,మేనేజర్ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, టౌన్ ప్లానింగ్ చైర్మన్ జావిద్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాజా, శ్రీనివాస్, హరికృష్ణ ,రవి, రాకేష్ మరియు హనుమాన్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కిరణ్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ పహానిష్, జనరల్ సెక్రెటరీ భరత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, ట్రెజరర్ అనురాధ, ఎక్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు, సతీష్ బాబు,రామ రావు, మోహన్ రాజు, పద్మాదేవి, విజయ నిర్మల నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ అధ్యక్షుడు కావాలి

## మేకల మోహన్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ, పేదల పెన్నిధి, డైనమిక్ లీడర్ ఈటెల రాజేందర్ కి ఈ దఫా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిని అప్పగించాలని మౌలాలికి చెందిన బిజెపి సీనియర్ నేత మేకల మోహన్ యాదవ్ కోరారు. అన్ని వర్గాల వారిని కలు పుకుని పోతూ, ప్రతి ఒక్కరితో మమేకమై, రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి బీజేపీని మరింత పటిష్టవంతం చేసి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే సమర్ధత,శక్తి యుక్తులు ఈటెల రాజేందర్ కు మాత్రమే ఉందన్నారు. ప్రతి ఒక్కరిని అభిమానంతో పలుకరించుకుంటూ వెళ్లే మంచి మనిషి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నందున ప్రజా సమస్యలపై రాజీ లేని ఆందోళనలతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టే శక్తి ఈటెల రాజేందర్ కు మాత్రమే ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగం రావాలన్నా,నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరాలన్నా, విద్య, వైద్యం అందరికీ అందుబాటులో తేవాలన్నా ఈటెల రాజేందర్ కి కమల రథసారథి కావాల్సిన అవసరం ఉందని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపిని అధికారం లోకి తీసు కుని రావాలంటే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యో తి ఈటల రాజేందర్ కు మాత్రమే ఇది సాధ్యమన్నారు. ప్రస్తుత పరిస్థితిలలో బీసీ నేత ఈటెల రాజేందర్ కు బీజేపీ పగ్గాలు అప్పగి స్తేనే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీ వల మేడ్చల్ జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిలానగర్ లో పేదల భూములు కబ్జా చేసిన రియల్ ఏస్టేట్ బ్రోకర్ ను, ఎంపీ ఈటెల రాజేందర్ స్వయం గా ఆ స్థలానికి వచ్చి బాధితుల పక్షాన నిలిచి డైనమిక్ గా మందలించిన తీరును స్థానికు లు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈటెల రాజేందర్ వంటి డైనమిక్ లీడర్ ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కావాలనేది అందరి ఆకాంక్ష అని మేకల మోహన్ యాదవ్ అన్నారు. ఇకనైనా పార్టీ అధిష్టానం అట్టడుగు స్థాయి కార్యకర్తల మనోభావాలను గుర్తించి ఈటెల రాజేందర్ కు బీజేపీ అధ్యక్షుడుగా నియమించాలని ఆయన కోరారు.

# అన్ని వర్గాలకు పథకాలను అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

## కార్పోరేటర్ సంగారెడ్డి శారదమనోధర్‌రెడ్డి






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ 9వ డివిజన్ కార్పోరేటర్ సంగారెడ్డి శారధమనోధర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన ప్రజాపాలనలో భాగంగా కమిషనర్ డాకు నాయక్ ఆధ్వర్యంలో బుదవారం జవహర్‌నగర్‌లోని పలు డివిజన్‌లలో వార్డు సభలను నిర్వహించారు. 9వ డివిజన్‌లోని సంతోష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వార్డు సభలో కార్పోరేటర్ సంగారెడ్డి శారధమనోధర్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు జాభితాలో పేరులేనంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దరఖాస్తు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. డివిజన్ ప్రజలందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నానని, సమస్యలను తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కారం చూపుతానని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గోన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ అవుల పావని జగన్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ లోన్ 13వ డివిజన్ లో కార్పొరేటర్ ఆవుల పావనిజగన్ యాదవ్ అధ్యక్షతన ఫేస్ 1 లో ప్రజా పాలన అభయ హస్తం పథకాల అమలు వార్డు సభ జరిగింది. ఈ సభలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాను వార్డు ఆఫీసర్ సంధ్య చదివి వినిపించారు. ఈ సందర్భంగా కొత్త దరఖాస్తులు కూడా తీసుకోవడం జరిగింది. కొత్త దరఖాస్తుదారులకు రశీదులను కార్పొరేటర్ ఆవుల పావనిజగన్ యాదవ్ ఎన్ఎంసి సభ్యుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమల్లోకి తీసుకువచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తామని అన్నారు. గతంలో ఎవరైనా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోక పోతే ప్రస్తుతం జరుగుతున్న వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, సాయి, మురళి, సతీష్, స్థానిక డివిజన్ నాయకులు, ఇతర నాయకులు డివిజన్ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు తీర్థ యాత్రల ప్రసాదాలను స్వీకరించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరగాని వాసు బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మౌలేశ్వర్, వర్మ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది. అలాగే శివ భక్తుడు కిషన్ రెడ్డి కుంభమేళ దర్శించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిని కలిసి పవిత్రమైన గంగానది నీరు తీసుకువచ్చి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, వరగాని వాసు తదితరులు పాల్గొన్నారు.

# టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా శాఖ డైరీ-క్యాలండర్‌ను ఆవిష్కరించిన పి. రవీందర్‌కుమార్‌గౌడ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో తెలంగాణ ఉధ్యమకారుడు,ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి రవీందర్‌కుమార్‌గౌడ్ బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా టిజివో జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణాయాదవ్‌తోకల్సి నూతన క్యాలండర్,డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.బి. కృష్ణాయాదవ్, ఎంజులారెడ్డి,మనోహర్‌గౌడ్,రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ దివ్య సల్లా సింగ్ జాతీయ యువజన అవార్డు 2025కు ఎంపిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ పీడియాట్రిక్ ఫిజీషియన్ , కథక్ నృత్య కళాకారిణి డాక్టర్ దివ్య సల్ల సింగ్ ను జాతీయ యువజన అవార్డు – 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయన్ ముదిరాజ్ బుధవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద 162 వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తామన్నారు . ఆమె భాస్కర్ మెడికల్ కాలేజ్ నుండి ఎంబిబిఎస్ పట్టా పొంది, అపోలో మెడ్ వర్సిటీ నుండి ఫెలోషిప్ ఇన్ పీడియాట్రిక్స్ పట్టా పొందారన్నారు. పాతబస్తీలో శృతి డే కేర్ సెంటర్ లో నిరుపేదలకు వైద్య రంగంలో సేవలు అందిస్తూ, ఎన్నో ఉచిత

## రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ వెల్లడి

శిబిరాలను, వ్యాధుల నిర్మూలనకై కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత 15 ఏండ్లుగా ఆకృతి కథక్ కేంద్ర లో కతక్ నృత్య గురువు గా సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ కథక్ డాన్సులో సర్టిఫికెట్ కోర్సు కంప్లీట్ చేసినట్లు వివరించారు. విదేశాలలో ప్రత్యేకించి రష్యా వోల్గో గార్డ్ జార్జియా ఐసీసీఆర్ నుండి 2015లో పాల్గొనడమే కాకుండా, క్లాసికల్ కళలను పరిరక్షించడానికి కథక్ డాన్సులో నేటి యువతకు శిక్షణ ఇస్తున్నార న్నారు. ఈ ఉత్సవాలలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఎం కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, వారితోపాటు హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, ప్రముఖ హాస్య నటుడు డాక్టర్ పృథ్వీరాజ్, తెలంగాణ సాహిత్య అకాడమీ భాష మరియు సాంస్కృతీ క శాఖ సెక్రెటరీ డాక్టర్ ఎన్ బాల చారి, నేషనల్ అడ్వైజర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి తోపాటు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లయన్ .ప్రేమ్ చాంద్ జైన్ తదితరులు పాల్గొని ప్రసంగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నవజాత శిశువు అరుదైన మిడ్‌గట్ వోల్వ్యులస్

## శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడిన మెడికవర్ ఉమన్.. చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : 36 వారాల గర్భధారణ సమయంలో 1.79 కిలోల బరువుతో, 11 నవంబర్ 2024న ఆడపిల్ల జన్మించింది. పిత్త వాంతులు,మూత్రం తగ్గడం వంటి లక్షణాల ఆధారంగా, 17 నవంబర్ 2024న హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో ఉన్న మెడికవర్ ఉమన్.. చైల్డ్ హాస్పిటల్స్ ఎన్ఐసియూ చేర్చారు. ఆ బేబికి అడ్వాన్స్‌డ్ దయాగ్నస్టిక్ ఇమేజింగ్ ద్వారా మిడ్‌గట్ వాల్వులస్ మాల్‌రోటేషన్‌తో శిశువు బాధపడుతున్నట్లు ఆస్పత్రి వైద్యులు గుర్తించారు. అనంతరం శిశువుకు 20 నవంబర్ 2024న డాక్టర్ మధు మోహన్ రెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె డాక్టర్ నవిత ఎమ్, డా. వంశీ రెడ్డి వారి బృందం సుమారుగా 4 గంటలు కష్టపడి శస్త్రచికిత్స నిర్వహించి డ్యూడెనమ్‌ను నిఠారుగా చేసి , మెసెంటరీని వెడల్పు చేయడం, సంశ్లేషణలను విడుదల చేయడం, అపెండెక్టమీ ప్రేగులను తిరిగి వాటి స్థానంలో ఉంచారు.శస్త్రచికిత్స తర్వాత శిశువుని ఎన్ఐసియూలో ఉంచి ఐవి యాంటీబయాటిక్స్ పోషకాహారం అందించడం జరిగింది. ఒక వారంలోనే నోటి ద్వారా ఫీడ్ ను అందించేలాగా పురోగతి సాధించింది. శిశువు 27 నవంబర్ 2024న స్థిరమైన స్థితిలో 1.77 కిలోల బరువుతో డిశ్చార్జ్ చేయబడింది. డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె మాట్లాడుతూ "మిడ్‌గట్ వాల్వులస్ విత్ మాల్‌రోటేషన్ అనేది ప్రాణాంతక పరిస్థితి, దీనికి సకాలంలో చికిత్స చాలా అవసరం కనుక, మాల్‌రోటేషన్ అనేది పుట్టుకతో వచ్చే (పుట్టుకలో ఉన్న) పరిస్థితి, ఇది శిశువు యొక్క చిన్న, పెద్ద ప్రేగులను వారి పొత్తికడుపు (బొడ్డు) లోపల ఉంచడాన్ని



ప్రభావితం చేస్తుంది అన్నారు. పిండం అభివృద్ధి ప్రారంభంలో ప్రేగులు ఏర్పడతాయి. ఆ ప్రక్రియలో భాగంగా, పేగులు సరైన స్థానానికి చేరుకునే వరకు చుట్టుకొని తిరుగుతాయి, ఉదర గోడకు జోడించబడతాయి.కానీ కొన్ని సందర్భాల్లో, అవి సరిగ్గా కాయిల్ రొటేట్ చేయవు. దీన్నే ఇంటెస్టినల్ మాల్రోటేషన్ అంటారు. వోల్వ్యులస్ అనేది పిల్లల ప్రేగులకు రక్త సరఫరాను రాజీ చేసే ప్రేగులను అసాధారణంగా తిప్పడం.ఇది మాల్రోటేషన్ యొక్క ప్రధాన సమస్య అని అన్నారు.సెంటర్ హెడ్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. నవజాత శిశువులో పేగు సంబంధమైన లోపంతో కూడిన మిడ్‌గట్ వాల్వులస్‌కు సంబంధించిన అరుదైన క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా కావడం ఇది ఆసుపత్రి యొక్క అధునాతన పీడియాట్రిక్ సర్జికల్ నైపుణ్యం నియోనాటల్ కేర్ సామర్థ్యాలను నిదర్శనం అని అన్నారు.

## తెలంగాణాలో,తమిళనాడు తరహా పెరియార్ ఉద్యమం రావాలి

### బీజేపీ. సీనియర్. నేత, మాతంగి హనుమయ్య



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తమిళనాడు తరహా పెరియార్ రామస్వామి ఉద్యమం, తెలంగాణ రాష్ట్రం లో తీసుకు రావలిసిన అవసరం ఉందని, మాతంగి హనుమయ్య ప్రజలకు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ, ఏస్సి, ఎస్టీ వర్గాల కు వారి జనాబా నిష్ప తి ప్రకారం, రిజర్వేషన్ లు కల్పిస్తూ, గ్రామ, మండల ఎన్నికలను జరుపుతామని హామీ ఇచ్చిన సి ఎం, రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి ఉండాలని, భారత జాతీయ జనతా పార్టీ, సీనియర్ నాయకులు, మాతంగి హనుమయ్య గుర్తు చేశారు. లిభర్టీ లోని, డా. బి ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ, దలిత, ఆదివాసి, బహుజ జనాభా లెక్కలు తేలే వరకు తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరుపొద్దని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఇప్పడికీ అమలుకు నోచుకోలేదని, తాజాగా ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డు పేరుతో మోసం చేస్తూ. జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడానికి ప్రజలను మరోమారు మోసం చేయడానికి ప్రయత్నం చేస్తోందని మాతంగి ఆరోపించారు. రైతు ఋణ మాఫీ పూర్తిగా చేయకుండానే అబద్దలతో ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం. రైతన్నల ఆత్మ హత్యలు దేనికి జరుగుతున్నాయో ప్రజలకు తెలపాలని, ఆశ్రమ పాఠశాల ల్లో విద్యార్థుల ఆత్మ హత్యలకు ఎవరు భాద్యత వహిస్తారో రేవంత్ రెడ్డి ప్రజలకు వివరించాలని హనుమయ్య డిమాండ్ చేశారు. 5శాతం లేని అగ్రకుల పెత్తనం తెలంగాణ రాష్టం లో కొనసాగుతోందని, తమిళనాడు పెరియార్ తరహా ఉద్యమ తెలంగాణాలో అవసరం అని ఆయన హెచ్చరించారు.

# క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య నాగోల్ బ్రాంచ్ ప్రభంజనం

## విద్యార్థులను అభినందించిన ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ గోదాదేవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్తంగా జరిగిన క్యాట్ ఒలంపియాడ్ రెండవ లెవల్ పరీక్షల్లో శ్రీ చైతన్య నాగోల్ విద్యార్థులు పాల్గొని ప్రభంజనం సాధించారని శ్రీ చైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జి.యం టి. సతీష్ తెలిపారు. క్యాట్ ఒలంపియాడ్ వారు ఇటీవల 6 వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా శ్రీ చైతన్య నాగోల్ విద్యార్థులు పాల్గొని అత్యంత మేధాశక్తి ప్రదర్శించారని క్యాష్ ప్రైజ్‌లు, మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో ఏ.జి.యం సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ గోదాదేవి, డీన్ చైతన్య, సి ఇన్‌ఛార్జ్ శ్రీధర్, ఏ.ఓ క్రాంతి బాబు ఉపాధ్యాయులతో పాల్గొని ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# నాలెడ్జ్ ఎసెస్మెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన శ్రీ చైతన్య విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన శ్రీ చైతన్య ఏ.జి.యం సతీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ చైతన్య పాఠశాల వనస్థలిపురం బ్రాంచ్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో వనస్థలిపురం విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగిన ఈ టెస్టులో 11 మంది విద్యార్థులు రూపాయలు వేయి బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. 50 మంది విద్యార్థులు మెడల్స్, సిర్టిఫికెట్స్, 44 మంది విద్యార్థులు సర్టిఫికెట్స్ అందుకున్నారని, మొత్తం 105 మంది విద్యార్థులు ఈ పరీక్ష యందు అర్హత సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య ఏ.జి. యం సతీష్, ప్రీ చైతన్య వనస్థలిపురం ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంతో పాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ టెస్ట్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఎప్పటికపుడు తమ నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థుల మేధస్సుకు పదును పెడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం సతీష్, ఆర్.ఐ వెంకట్‌రెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ జితేందర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డీన్ మహేష్‌బాబు, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రచయిత్రి 'మాధురి ఇంగువ'కు 'గిడుగు జాతీయ పురస్కారం'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃరచయిత్రి మాధురి ఇంగువకు తెలుగు పాటలపై మక్కువ ఎక్కువ. సినీగీత రచయిత వేటూరి సినీగీతాలపై విశ్లేషణ చేస్తూ వేటూరి గీతామృతం పుస్తకాన్ని వెలువరించారు. రెండు సంపుటాలుగా ఉన్న ఈ విశ్లేషణల పుస్తకం తొలి సంపుటి ఇటీవల ఆవిష్కరింపబడి సంచనం సృష్టించింది. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ,శంకరం వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.వేటూరి గీతా మృతం (విశ్లేషణ) –రచయిత్రి ఇంగువ మాధురికి గిడుగు జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసారు. ఆమె తరఫున కొంపెల్ల వెంకటరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డా.జి.రాధారాణి, గిడుగు రామమూర్తి అధ్యక్షురాలు కాంతి కృష్ణ, శంకరం వేదిక అధ్యక్షురాలు యలవర్తి ధనలక్ష్మి బిక్కికృష్ణగుమ్మడి గోపాలరావు, కంఠంనేని రవిశంకర్, డా.జెల్ది విద్యాధర్ తదితరులు అతిథులుగా హాజరై మాధురి ఇంగువ సాహితీసేవను ప్రశంసించారు. రచయిత్రి మాధురి ఇంగువ(అమెరికా)హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీనుండి ఎంఎ చేసారు. తపస్వి మనోహరం, అడుసుమల్లి అనిల్‌కుమార్ స్మారక పురస్కారం,జీడిగుంట రామచంద్రమూర్తి స్మారక పురస్కారం ,ఉస్మానియా రచయితల సంఘం 'గాధా సృజన సంయమి'ఇలా 50కిపైగా పురస్కారాలను ,సర్టిపికేట్లను మాధురి సృజన అందుకున్నారు.బాల్యం నుండే సాహిత్యంపై అభిరుచిని పెంచుకుంది మాధురి .వైణికురాలిగా కూడా శిక్షణ పొందారు. ఆంగ్ల,తెలుగు సాహిత్యాల అధ్య యనంతో పాటు సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశించారు రచయిత్రి మాధురి ఇంగువ.



ఖైరతాబాద్ డివిజన్ బిస్తీవాడ ఏసీ గార్డ్ లో జిహెచ్‌ఎంసి సంజయ్ గాంధీ ప్లే గ్రౌండ్లో 1 కోటి రూపాల వ్యాయామంతో జరుగుతున్న హాకీ కోర్ట్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, కమ్యూనిటీ హాల్, స్టోర్ రూమ్, ఓపెన్ జిమ్ తో పాటు వాకింగ్ ట్రాక్, పనులను పరిశీలించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో అఫ్జల్, సలీం ఖలీఫా, రాజా, అజ్జు భాయ్, అహ్మద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్

# అలరించిన భక్త ప్రహ్లాద ప్రవచనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శ్రీ కృష్ణ దేవరాయనగర్ కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ దర్మ ప్రచారపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భక్త ప్రహ్లాద ప్రవచనం భక్తులను ఆలరించింది. ప్రవచన సప్థాహం కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు కార్యక్రమానికి దేవాలయం తరుపున కార్యదర్శి జానకి రామారావు, జాయింట్ సెక్రటరీ రఘురామ్‌లు ప్రవచన కర్త పినాక పాణి శర్మను పూల మాలతో అలంకరించి శాలువాతో సత్కరించారు. ప్రవచనం కార్యక్రమంలో అన్నామరాజు ప్రభాకర్‌రావు, ఎక్కువ సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనగా, రఘురాం సహాయ సహకారంతో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వనస్థలిపురం భక్త సమాజం అద్యక్షులు సిహెచ్‌విఆర్‌కె మూర్తి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ధర్మాచార్య శ్రీ రాములు ప్రవచన ప్రవర్తన కర్తలతో సమన్వయం చేసి ఈ ప్రవచన సప్తాహ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# డివిజన్‌లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లోని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బీకే ఎన్క్లేవ్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ సమస్యను అధికారుల దృాష్టికి తీసుకువెళ్ళి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతానని అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తిలలో డ్రైనేజీ మంజీరా మంచినీటి కొరత వంటి తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, ప్రతికాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీకే ఎన్క్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాలనీ వాసులు ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లింగమూర్తి రాజు, స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బుధవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుమారులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ లతో కలిసి దర్శించుకున్నారు. వీఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని, అన్నిరంగాల్లో అభివృాఎద్ధి సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

# కర్ణాటక రెడ్డి జన సంఘం సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

- సంఘం సభ్యుల త్యాగాలు, కృషిని మరింత ప్రోత్సహించాలి
- కర్ణాటక రెడ్డి జన సంఘం (ఆర్) ప్రత్యేక సమావేశంలో మల్‌రెడ్డి రాంరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకర్ణాటక రెడ్డి జన సంఘం (ఆర్ ) ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, క్రెడాయి చైర్మన్, తిరుపతి బిల్డింగ్ కమిటి చైర్మన్ మురళీకృష్ణారెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు సంఘం ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సమావేశంలో కర్ణాటక రెడ్డి జన సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి, జనరల్ సెక్రటరీ శేఖర్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సభా ప్రారంభంలో మల్‌రెడ్డి రాంరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, సందీప్‌రెడ్డిలకు నిర్వాహకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆత్మీయ ఆహ్వానం అందుకున్న అతిధులు సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు సంఘం ఐక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో ఇంటర్నేషనల్ రెడ్డి భవన్ నిర్మాణం కోసం కర్ణాటక రెడ్డి జన సంగం పూర్తి సహాకారం అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ భవన నిర్మాణం రెడ్డి సమాజానికి గొప్ప గౌరవం చేకూర్చుతుందని, దీని ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మల్‌రెడ్డి సమావేశానికి ఆహ్వానించినందుకు సంతోషం వ్యక్తం చేస్తు సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని




పేర్కొంటు ఇటువంటి ప్రాజెక్టుల విజయానికి తగిన సలహాలు అందించన్నుట్లు తెలిపారు. ఈ సంఘం తరుపున కులాలకు అతీతంగా ఎన్నో సేవా కర్యాక్రమాలు నిర్వహిస్తు, ఎన్నో మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు లాంటి అనేక విద్యా సంస్థలు నడిపిస్తూ ఎంతో మంది పేద విద్యార్డులకు సహాయ సహకారాలు అందిస్తు విద్యార్డుల భవిష్యత్‌ను తీర్చి దిద్దుతున్నందుకు అభినందనలు తెలిపారు. లక్షల సభ్యులు కలిగిన ఈ సంఘం వచ్చే నెలలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సంఘం ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని, సంఘం సభ్యుల త్యాగాలు, కృషిని మరింత ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం సంఘం భవిష్యత్ లక్ష్యాలను సిద్ధించడంలో మరో మెట్టుగా నిలుస్తుందని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఏటీఎంకు కన్నం ...చిక్కిన దొంగ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చర్లపల్లి లో దొంగిలించిన బైకుపై తిరుగుతూ, జల్సాల కోసం ఏటీఎం కు కన్నం వేసి పట్టుబడిన ప్రబుద్ధుడిని కోర్టులో రిమాండ్ చేసిన ఘటన బుధవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. ఈస్ట్ జోన్ ఏసిపి శంకర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి లు వెల్లడించిన ప్రకారం.. వైజాగ్ కు చెందిన గౌతమ్ రాజేష్ (29) దుర్వ్యసనాలకు లోనై డబ్బుల కోసం దొంగతనాలు చేస్తూ వచ్చిన సొమ్ముతో విలాస జీవితం గడుపుతున్నాడు. దీనిలో భాగంగా ఈనెల 19న వైజాగ్ నుంచి రైలులో నగరంలోని చర్లపల్లికి చేరుకున్నాడు. బస్ స్టాప్ లో మకాం వేసిన తనకు, రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న హీరో స్ప్లెండర్ బైక్ (ఏపీ 24 ఎఫ్ 3589 )ను తన వద్ద ఉన్న కీ తో దొంగలించి, నగరంలో జులాయిగా తిరగడం ప్రారంభించాడు. ఈ క్రమంలో అతను 21న రాత్ర 1 : 15 గంటల ప్రాంతంలో సుల్తాన్ బజార్ లోని బ్యాంక్ స్ట్రీట్ గల్లీకి చేరుకున్నాడు. ఆ ప్రాంతంలో సెక్యూరిటీ గార్డ్ లేకుండా ఉన్న కోటక్ మహీంద్రా ఏటీఎం ను గుర్తించి డబ్బు దొంగిలించేందుకు అందులో చొరబడ్డాడు. పలుమార్లు మిషన్ ను పగలగొట్టేందుకు ప్రయత్నించగా విఫలమై అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఇదే రోజు ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సుల్తాన్ బజార్ పోలీసులు అతన్ని పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దొంగని చాకచక్యంగా పట్టుకున్న ఏఎస్ఐ సురేందర్ రెడ్డి, ఇతర సిబ్బందిని వారు అభినందించారు.

# మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటి నుంచి బయటకు వెళ్లి ఓ మహిళ అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు గ్రామానికి చెందిన మమతా చౌదరి (32) మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల వద్ద విచారించగా, ఆచూకీ లభించలేదు. మమత భర్త మదన్ చౌదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సాహెబ్‌నగర్‌లో గ్రామ సభ

## హాజరైన అధికారులు, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ సీతీ రామాంజనేయ కళ్యాణ మండపంలో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమానికి అధికారులు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్‌నగర్ ఎమ్మార్వో జానికి, అగ్రికల్చర్ ఆఫీసర్ సులేమాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కార్పోరేటర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించిన రైతు భరోసా పథకానికి సంబందించి ప్రభుత్వం మార్గదర్శకాలు బుధవారంనుండి విడుదల చేయడంజరిగిందన్నారు. సాగు చేసుకునే రైతులకు మాత్రమే రైతు భరోసా నిదులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్వేత, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ నర్సింగ్‌యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి వరద నీటి కాలువ నిర్మాణానికి లెవల్స్ పరిశీలించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కప్పల చెరువు నుండి హయత్‌నగర డివిజన్‌లోని ఆంధ్రకేసరినగర్ మీదుగా శారదానగర్ వరకు నిర్మించనున్న వరద నీటి కాలువ నిర్మాణానికి కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అధికారులతో కలిసి లెవెల్స్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డిఈ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్ష

▶▶ పదవ తరగతి విద్యార్థులకు నక్క ఫౌండేషన్ క్యాష్, జ్ఞాపికల ప్రదానం ▶▶ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే నక్క ఫౌండేషన్ లక్ష్యం ▶▶ విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్, శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, సోషల్ టీచర్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డమీది రతంగపాని రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సాంఘీక శాస్త్ర ప్రతిభా పరీక్ష –2025 పోటీలను శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్ – శ్రీ నక్క యాదగిరి స్వామి యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్‌నగర్ పక్షాన యస్.వి.యస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ఇంత పెద్ద ఎత్తున జరుగుతుందని ఊహించ లేదని, టెస్ట్ నిర్వహించిన విద్యాభిమాని న క్క శ్రీనివాస్ యాదవ్, రతంగపాణి లు అభినందనీయులన్నారు. విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్ సేవలు కేవలం రంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం విస్తరిస్తు పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఆరాటపడుతూ ముందుకు సాగడం పట్ల నక్క శ్రీనివాస్ యాదవ్ చరిత్రలో నిలిచి పోతారని కొనియాడారు. విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో అన్ని సబ్జెక్టులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడంతో పాటు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేస్తున్నామన్నారు. 10 వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి ఫలితాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నక్క ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సాంఘీక శాస్త్రంలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు మరింత కృషితో ముందుకుసాగాలని ఆకాంక్షించారు. టెలెంట్ టెస్ట్ నిర్వహణ కార్యక్రమాలకు ఎల్లపుడు నా సహాయ సహకారాలు ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి టెలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన మొత్తం 9 మంది విద్యార్థులకు శాలువాలతో సత్కరించి మెమొంటోలు, సర్టిపికెట్స్ అందజేసి అభినందనలు తెలిపారు. సోషల్ టీచర్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డమీది రతంగపాని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రం పట్ల ఆసక్తి పెంచడానికి ప్రతిభను వెలికి తీయడానికి టాలెంట్‌టెస్టులు ఉపయోగపడతాయన్నారు. బహుమతులు గెలుచుకున్న వారిలో తెలుగు మీడియం విభాగం నుండి సూర్యాపేట జిల్లా జడ్‌పిహెచ్‌ఎస్ పోలవరం విద్యార్ధిని ఎం. పల్లవి ప్రథమ బహుమతి పొందగా, సంగారెడ్డి జిల్లా జడ్‌పిహెచ్‌ఎస్ నారాయణఖేడ్ విధ్యార్థిని బి శ్రీ దుర్గ ద్వితీయ బహుమతి, నాగర్ కర్నూల్ జిల్లా జడ్‌పిహెచ్‌ఎస్ వట్టెం విద్యార్ధిని డి. అక్షయ తృతీయ బహుమతులను అందుకున్నారు. ఇంగ్లీష్ మీడియంలో ఖమ్మం జిల్లా జలగంనగర్ జడ్‌పిహెచ్‌ఎస్ విధ్యార్ధిని పి. వెన్నెల ప్రథమ బహుమతి పొందగా, మేడ్చల్ జిల్లా జీడిమెట్ల విద్యార్ధిని డి.స్పందన ద్వితీయ బహుమతి, హనుమకొండ జిల్లా పరిషత్ పెద్ద పెండ్యాల విద్యార్ధిని ఈ అనూష తృతీయ బహుమతులు పొందారు. రెసిడెన్సియల్ పాఠశాలల నుండి సూర్యాపేట జిల్లా ఇమాంపేట విద్యార్ధి శ్రీధర్ ప్రథమ, సిద్దిపేట జిల్లా ఇర్కోడ్ విధ్యార్ధి భార్గవ్ ద్వితీయ బహుమతి, కరీంనగర్ జిల్లా టిజీఎంఎస్ మానకొండూర్ విధ్యార్థిని ఎం. రిషిక తృతీయ బహుమతులు స్వీకరించారు. మొదటి బహుమతికి 5 వేల క్యాష్, రెండవ బహుమతికి 3 వేల క్యాష్, 3 వ బహుమతి కి 2 వేల రూపాయల క్యాష్ బహుమతులను నక్క శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రోత్సాహం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఇందిర, ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, 33 జిల్లాల సోషల్ టీచర్ ఫోరం టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఐయూఐ సేవలు

- ఇక అందుబాటులో సంతానసాఫల్య చికిత్సలు
- ఘనంగా ప్రారంభించిన డాక్టర్ నిర్మలా రాజారామ్






హైదరాబాద్,మేజర్ న్యూస్: నగరంలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రితో సంతాన సాఫల్య చికిత్సలు ప్రారంభమయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఆస్పత్రి ప్రాంగణంలో ఐయూఐ (ఇంట్రా యుటెరెన్ ఇన్‌సెమినేషన్) సేవలను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీమతి నిర్మలా రాజారామ్ ప్రారంభించారు. పలు రకాల కారణాల వల్ల ఇటీవలి కాలంలో చాలామందికి పిల్లలు పుట్టక ఇబ్బంది పడుతున్నారని, సహజమైన పద్ధతులలో పిల్లలు కలగనప్పుడు ఇలాంటి సంతాన సాఫల్య చికిత్సా పద్ధతులను ఆశ్రయించడం మంచిదని డాక్టర్ నిర్మలా రాజారామ్ సూచించారు. ఐయూఐ అనేది వాటిలో అత్యంత సురక్షితమైన పద్ధతని, ఈ సేవలను ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ప్రారంభించడం ఎంతో ముదావహమని ఆమె అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఈ ఆస్పత్రిలో ఈ తరహా సేవలు అందించడం వల్ల సంతానరాహిత్యం అనే సమస్య చాలావరకు తగ్గుతుందని అన్నారు.

ఈ ప్రాంతంలో ఐయూఐ సేవలను అత్యంత నాణ్యంగా అందించేందుకు వీరు ఏర్పాటుచేసిన ల్యాబ్, ఇక్కడి నిపుణులు ఉపయుక్తంగా ఉంటారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి గైనకాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.తనూజ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో సుమారు 5–15% మందికి సహజంగా గర్భదారణ జరగడం లేదు. ముఖ్యంగా ఆలస్యంగా పెళ్లిళ్లు కావడం, జీవనశైలి సమస్యలు, మహిళల్లో పీసీఓడీ లాంటి ఇబ్బందులు ఇందుకు కారణం అవుతున్నాయి. గడిచిన పదేళ్లుగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు, సిజేరియన్లు, ఫైబ్రాయిడ్ల తొలగింపు, హిస్టరెక్టమీ లాంటి అన్ని రకాల సేవలను అందిస్తున్నాం. తాజాగా మా ఆస్పత్రిలో ఐయూఐ సేవలను కూడా ప్రారంభించాం. పురుషులు లేదా మహిళలు ఇద్దరిలో ఏ ఒక్కరికి సమస్య ఉన్నా వారికి సహజ పద్ధతిలో గర్భధారణ సాధ్యం కాదు. అలాంటప్పుడు ముందుగా పురుషుల నుంచి వీర్యం సేకరించి దాన్ని శుభ్రపరిచిన అనంతరం గర్భసంచిలో ప్రవేశపెడతాం. నాణ్యమైన వీర్యకణాలను అలా ప్రవేశపెట్టడం వల్ల గర్భధారణ సులభం అవుతుంది. గర్భాశయ ముఖద్వారం (సెర్విక్స్)లో సమస్య ఉన్నవారికి కూడా ఈ తరహా పద్ధతి వల్ల గర్భం ధరించడం సాధ్యమవుతుంది. మా వద్ద నిపుణులైన ఎంబ్రియాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలతో కూడిన ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడంతో ఐయూఐ సేవలు అత్యంత నాణ్యత తో అందుతాయని చెప్పగలం. డాక్టర్ నిర్మలా రాజారామ్ కూడా మా ల్యాబ్‌ను సందర్శించి అభినందించారు. అందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

## కార్పొరేట్ ఆసుపత్రుల కనుసన్నల్లో, కిడ్నీ మార్పిడి దందా, పెద్దల అండదండలు : భారత జాతీయ లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో కిడ్నీ మార్పిడి, అమ్మకాల దందా నేడు కొత్తగా జరగడం లేదని, వేలల్లో మార్పిడి జరిగాకే, తాజాగా ఒక్క నాలుగు కేసులు బైటప డ్డాయని ప్రజలు విశ్వసిస్తున్నారని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ,గత 25సం వత్సరా లుగా నగరం లో, పలు జిల్లాల్లో కిడ్నీ మాఫియా ఆగదాలు జరుగుతున్నాయని తెలిసిందేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లోని గిరిజన, ఆదివాసి గూడాల్లోని అమాయక ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరా చేసుకొని, స్థానిక వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రులకు బ్రోకర్స్ గా మారి అమాయక ప్రజలను డబ్బు ఆశ చూపి వారి కిడ్నీ లతో వ్యాపారాలు చేస్తున్నారని పుల్లూరు అన్నారు. గతంలో అశోక్ నగర్ సమీపంలో ని ఓ ఆసుపత్రి లో ఇలాంటి కిడ్నీ దందా అనేక నెలల పాటు జరిగి, వెలుగులోకి వొచ్చినా నేటి వారకు ఆసుపత్రి పై ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. ఇప్పడు జరుగుతున్న కిడ్నీ మార్పిడి, కొనుగోలు, మాఫియా గతం నుండి యాదేచ్ఛగా జరుగుతోందని, నేడు కొత్తగా జరగడం లేదని, నిరంతరాయంగా, జరిగే దందా వెనక ప్రముఖ వ్యక్తులు. సంస్థలు చైన్ సిస్టమ్ ద్వారా వ్యవహారం నడిపితున్న విషయం వైద్య, ఆరోగ్యం శాఖా అధికారుల ఆశీస్సులు లేకుండా, తెలియకుండా జరగవనేది ప్రజల నమ్మకం అన్నారు. శవాలు మార్చురి నుండీ కనిపించకుండా పోయి, ప్రైవేట్ మెడికల్ కాలేజ్ లాబ్ లల్లో దర్శనం ఇస్తున్న ఘటనలు ఎన్నో తెలుగు రాష్ట్రాల్లో సాధారణ మై పోయాయని పుల్లూరు విచారం వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల ప్రవేశం తో, ప్రజల శరీర, అవయవాల ఒక్కో బాగానికి ధరలు నిర్ణయించి ఆసుపత్రులు దొసుకుంటున్నారని, ప్రభుత్వాలకు తెలిసినా, చర్యలు తీసుకోవడంలో రాజకీయాలు అడ్డువోస్తాయని పుల్లూరు ఘాటుగా విమర్శించారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః ట్రాఫిక్ రూల్స్ పాటించి, ప్రమాదాలు నివారిద్దామని పలువురు వక్తలు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మహొూత్సవాలు 2025 పుష్కరించుకొని బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ హయత్ నగర్ మండల విద్యార్థులు ఎంఈవో శ్రీనివాస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇందిర, నిర్మల, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే విజయాలు : మాస్టర్ మైండ్స్ వ్యవస్థాపకుడు సీఏ మోహన్ మట్టుపల్లి



బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషిస్తాయని, హంగు, సౌకర్యాల కంటే నైపుణ్యం గల అధ్యాపకులే విజ యానికి మూలకా రణమని మాస్టర్ మైండ్స్ సహా వ్యవస్థాపకుడు సీఏ మోహన్ మట్టుపల్లి తెలిపారు. ఇటీవల 'బ్యాక్‌బెంచింగ్ విత్ వివేక్' యూట్యూబ్ ఇంటర్వ్యూలో, మాస్టర్ మైండ్స్ విద్యార్థులు సీఏ ఫైనల్‌లో ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించడం తన సంస్థ బోధన ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. తల్లిదండ్రులు ఇన్‌స్టిట్యూట్ ఎంపికలో అధ్యాపకుల నైపుణ్యాన్ని ముఖ్యంగా చూడాలని సూచించారు.

# ఉత్సాహంగా పని చేయాలి

- ఇంటెలిజెన్స్ డీజీపీ శివధర్‌రెడ్డి
- రాచకొండ పోలీసులకు మానసికోల్లాసాన్ని అందించడమే పోలీస్ స్పోర్ట్స్ మీట్ లక్ష్యం
- సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
- ముగిసిన రాచకొండ కమిషనరేట్ ఆరో ఎడిషన్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025









హయత్ నగర్, మేజర్ న్యూస్: పోలీసులు తమ విధి నిర్వహణలో ఉత్సాహంగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి సూచించారు. సరూర్ నగర్ స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన ఆరో ఎడిషన్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తమ కర్తవ్య నిర్వహణలో భాగంగా రేయింబవళ్లు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తుల మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడ్తాయని, ఈ క్రీడా పోటీల నిర్వహణ ద్వారా పోలీసులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. పోలీసులు స్వతః సిద్ధంగా చక్కటి ఫిట్ నెస్ తో క్రీడా సామర్థ్యం కలిగి ఉంటారని, 1956 జాతీయ ఫుట్ బాల్ జట్టులో ముగ్గురు హైదరాబాద్ పోలీసు అధికారులు ఉండడం మనకు గర్వకారణం అని గుర్తు చేసారు. విధి నిర్వహణలో బిజిగా ఉన్నప్పటికీ వారానికి కనీసం మూడు గంటల పాటు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ శాంతిభద్రతల నిర్వహణలో మరియు నేర నియంత్రణలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో ఉందని మరింత అంకిత భావంతో పనిచేస్తూ ఆ మంచిపేరును కొనసాగించాలని సూచించారు.

అనంతరం రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు సాగిన రాచకొండ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న అన్ని జట్లను మరియు విజేతలను అభినందించారు. తమ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న పోలీసులకు మానసికోల్లాసాన్ని అందించే లక్ష్యంతో ఈ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాచకొండ అన్ని జోన్లు మరియు వివిధ పోలీసు విభాగాల నుంచి 25 క్రీడా విభాగాల్లో మొత్తం ఎనిమిది జట్లు, 1000 మంది పోలీసు క్రీడాకారులు క్రికెట్, వాలీబాల్, ఫుట్ బాల్, రన్నింగ్, చెస్, బ్యాడ్మింటన్ వంటి పలు రకాల ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. పోలీసు సిబ్బందితో పాటు రాచకొండ కమిషనరేట్ మినిస్టీరియల్ సిబ్బంది ఈసారి కూడా ఉత్సాహంగా ఈ క్రీడాపోటీలలో అభినందనీయం అని పేర్కొన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో సిబ్బందికి నాయకత్వం వహించడంతోపాటు వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యం ఇస్తామని ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేర్కొన్నారు. క్రీడా పోటీలలో పొందిన ఆనందంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పని చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, పలువురు అదనవు డీసీపీలు, ఏసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తాం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తాం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే దక్కుతాయని, ఇందులో ఎలాంటి అపోహలకు తావులేదని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 9వ డివిజన్ నిజాంపేట్ భవ్యస్ క్లబ్ హౌస్, 15వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నల్ల పోచమ్మలో ప్రజా పాలనా వార్డు సభలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని 9వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికాంత్, 15వ డివిజన్ కార్పొరేటర్ గాజుల సుజాత, 20డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్ లతో కలిసి వార్డ్ సభను ప్రారభించారు. ఈ కార్యక్రమంలో 9, 10,11వ డివిజన్ లో అర్హులైన 128మంది నిరుపేద కుటంబాలకు రేషన్ కార్డులు గుర్తింపు, ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా 1 ఒక్కరు గుర్తింపు, అదే విధంగా 74 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 15వ డివిజన్ లో అర్హులైన నిరుపేద కుటంబాలకు రేషన్ కార్డులు 325 మంది గుర్తింపు, 72 మందికి ఇల్లు స్థలం ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయంగా గుర్తింపు, అదే విధంగా 505 మందికి ఇందిరమ్మ ఇండ్లు అర్హులుగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంఆర్ఓ ప్రభుదాస్, ఏఈలు గన్న ప్రసన్న, ప్రవీణ్, ఆర్వో రమేష్, వార్డు ఆఫీసర్ లు లోహిత, యశ్వంతి, వెంకట్, శ్రీకాంత్, పవన్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

## పలు కాలనీలలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధి లోని లక్ష్మీనగర్,సాయినాథపురం, ఆఫీసర్స్ కాలనీలలో రూ 40 లక్షల అంచనా వ్యయం తో నిర్మించబోయే సీసీ రోడ్ల పనులకు ఆమె కొబ్బరి కాయలు కొట్టి భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ సునీత శేఖర్ యాద వ్ మాట్లాడుతూ..మౌలాలి డివిజన్ పరిధి లోని వివిధ కాలనీలు, మురికి వాడలలో నెల కొన్న సమస్యలను తెలుసుకుని, ప్రతిపాదన లు పంపి జీహెచ్ఎంసీ అధికారుల సహకారం తో ఆయా సదుపాయాలు కల్పిస్తున్నానని తెలిపారు. ప్రధాన కూడళ్ళు, రహదారులను అభివృద్ధి పరిచే క్రమంలో భాగంగా సుమారు 6 చోట్ల 'బ్యాడ్ లీ డామేజస్' కు నిధులు మంజూరైనాయని వెల్లడించారు. మౌలాలి డివిజన్ లోని పలు కాలనీలలో రోడ్లన్నీ గుంతలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచూ ప్రమా దాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అనేక కాలనీలలో రోడ్లను అభివృద్ధి చేయాల ని తాను పలుమార్లు సంబంధిత అధికారు లను కలిసి కోరగా, వారు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ క్రమంలో బ్యాడ్లీ డామేజ్ కింద జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేశారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, జిహెచ్ఎంసీ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్, బీజేపీ మౌలాలి డివిజ న్ ప్రెసిడెంట్ శివగౌడ్, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, లక్ష్మీనగర్ మాజీ ప్రెసిడెంట్, బీజేపీ సీనియర్ నాయకుడు వగ్గు మురళి,నాయకులు విజ య్, రఘు, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, మహేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు

# పద్మారావును పరామర్శించిన కేటీఆర్, కవిత, తలసాని, అగ్ర నేతలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : తన డెహ్రాడూన్ పర్యటనలో గుండె పోటుకు గురై, చికిత్స అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ కు మంగళవారం రాత్ర పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బుధవారం మోండా మార్కెట్ టకార బస్తీ లోని ఆయన స్వగృహంలో శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ను పెద్ద సంఖ్యలో నేతలు కలుసుకొని పరమర్శించారు. బీ. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయనను కలిసి పరామర్శించారు. డెహ్రాడూన్ లో పద్మారావు గౌడ్ ఆకస్మికంగా అస్వస్థతకు గురైన తీరు, వైద్యం అందించిన విధానాన్ని కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని, కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కే. టీ. ఆర్. ఈ సందర్భంగా పద్మారావు కు సూచించారు. ఆయన త్వరగా కొలుకొని తిరిగి అన్నీ కార్యకలాపాలు సాధారణంగా చేపట్టాలని ఆకాంక్షించారు. పద్మారావు గౌడ్ ను పరామర్శిం చిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆయన త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీ. ఆర్. ఎస్. నేతలు డాక్టర్ దాసోజు శర్వాన్, బాల్క సుమన్ సలీం, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు సామాల హేమ, లింగని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత, కంది శైలజ, మహేశ్వరి, నేతలు జైసింహా, రాజీవ్ సాగర్ లతో పాటు సికింద్రాబాద్, సనత్ నగర్, కంటోన్మెంట్, ముషీరాబాద్, ఉప్పల్, అంబర్ పేట, ఖైరతాబాద్ నియవజవర్గాల నేతలు పద్మారావు గౌడ్ ను పరామర్శించారు. బీ. ఆర్. ఎస్. యువ నేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్ ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ పద్మారావు గౌడ్ ఆరోగ్యం మెరుగు పడిందని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజుల విశ్రాంతి తరువాత అన్నీ కార్యక్రమాల్లో తిరిగి చురుకుగా పాల్గొంటారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్, శాసనమండలి విపక్ష నేత మధుసూదనా చారి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ప్రభృతులు పద్మారావు గౌడ్ ను పరామర్శించి త్వరగా కొలుకోవాలని అభిలషించారు.

# వీఎన్ఆర్ వీజేఐఈటిలో డిజిటల్ హ్యుమానిటీస్‌పై అంతర్జాతీయ సదస్సు












నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతినగర్ లోని వివిఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో డిజిటల్ హ్యుమాని టీస్ గురించి మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. కళలు, సామాజిక, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల దృక్కోణాల మేళవింపుగా మానవత కేంద్రంగా డిజిటల్ భవిష్యత్తు అన్న ఇతివృత్తంతో కళాశాలలోని ఆంగ్ల భాషా విభాగం నిర్వహించిన ఈ సదస్సులో మానవుల ఉనికి పై డిజిటల్ సాంకేతికతల ప్రభావం, సాంకేతికత ద్వారా మానవతకు జరగనున్న మేళ్ళ గురించి కీలకోపన్యాసాలు, చర్చాగోష్ఠులు, ప్లీనరీ ప్రసంగాలు జరగనున్నాయని సదస్సు కన్వీనర్, కళాశాలలో ఆంగ్లభాష సహాయాచార్యులు డా.వై.వి. సుధాదేవి తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఆర్ఎచ్ విశ్వవిద్యాలయం బెర్లిన్ (జర్మనీ), మొనాష్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), యునెస్కో, ఐఐటి రోపార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, ఇఫ్లూ విశ్వవిద్యాలయం, ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ నుంచి నిపుణులు, విద్యావేత్తలు ప్రసంగించనున్నారని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచే కాక రష్యా, జర్మనీ, ఒమాన్, యూఏ ఇ, యూఎస్ఎ నుంచి పరిశోధకులు అయిదు విభాగాల్లో 200కి పైగా పరిశోధనాపత్రాలను సమర్పించారని, వాటిలో సుమారు 100 పత్రాలను సదస్సులో నివేదించడానికి స్వీకరించినట్టు డా.సుధాదేవి తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆచార్య డా. ప్రమోద్ కె. నాయర్ (యునెస్కో ఛెయిర్ ఇన్ వల్నరబిలిటీ స్టడీస్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం), ఆచార్య డా. కె.వెంకట్ రెడ్డి (ఇంగ్లీష్ టీచర్స్ ఫోరమ్ భారత్ అధ్యక్షులు), హిమజ శాంతి, అనిల్ (వి స్పార్కెల్ వెల్నెస్ సెంటర్ సహవ్యవస్థాపకులు), ఆచార్య డా.ఇందిర పి. సూర్యవంశీ (హిస్టరీ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం), విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చాగోష్ఠిలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డా. ఎ.వి. గురవారెడ్డితో సహా కిమ్స్ కడిల్స్ నుంచి డా. శిల్పి రెడ్డి, సన్ ఆసుపత్రికి చెందిన డా.ఎ. నివేదిత సాయిచంద్ర పాల్గొని నేటి కాలంలో తెలిసీ తెలియని సలహాలు, నాటు వైద్యాలను ఖండించటానికి డిజిటల్ సాంకేతికత చాలా అవసరమవుతోందని, సాధారణ ప్రజలకి అవగాహన కలిగించటంలో మరింత సులభంగా అవగాహన కల్పించటంలో సాంకేతికత పోషిస్తున్న పాత్ర ప్రముఖమైనదని అభిప్రాయప డ్డారు. ఈ సందర్భంగా కీలకోపన్యాసం కూడా ఇచ్చిన ఆచార్య డా. ప్రమోద్ నాయర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కళాశాలలో హ్యుమానిటీస్ గురించి ఇటువంటి సదస్సుని నిర్వహిస్తున్నందుకు వివిఎన్ఆర్ వీజేఐఈటిలోని అభినందిస్తూ తమ విశ్వవిద్యాలయంలోనూ ఈ రకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మున్ముందు కూడా తమ రెండు విద్యాసంస్థలు కలిసి పరిశోధించవచ్చని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తన ప్రసంగంలో ఆచార్య డా. వెంకట్ రెడ్డి భారతదేశంలో ఆంగ్లబోధన చరిత్రను ప్రస్తావిస్తూ డిజిటల్ సాంకేతికత ద్వారా భారతదేశాన్ని మరింత దృఢంగా చేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఆచార్య డా. ఇందిర మాట్లాడుతూ సాంస్కృతిక పరిరక్షణకు డిజిటల్ సాంకేతికత గొప్ప అవకాశమని, చరిత్ర, పురావస్తు శాఖలకు ఇటువంటి సాంకేతిక ఒక వరమని అభివర్ణించారు. హిమజ మాట్లాడుతూ సహానుభూతి అత్యంత ముఖ్యమని, నేటి కాలంలో ఆదరణ పెరుగుతున్న ప్రాంప్ట్ ఇంజినీరింగ్, కంటెంట్ రైటింగ్ లాంటి వృత్తుల్లో భాషా నైపుణ్యాలు కూడా అతి ముఖ్యమని స్పష్టం చేసారు. అనిల్ మాట్లాడుతూ ఆరోగ్యం కూడా ముఖ్యమని డిజిటల్ సాంకేతికత ద్వారా ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన పెరుగుతోందని వివరించారు. పూర్వాశ్రమంలో పోలీస్ అధికారి కూడా అయిన విజ్ఞానజ్యోతి ప్రధానకార్యదర్శి కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ సాంకేతికత వలన యుపి ఐ వంటి సౌలభ్యాలే కాక సైబర్ నేరాలకు అవకాశాలు పెరుగుతూండటం వలన భద్రత కూడా కొత్తగా అర్థం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. కళాశాల సంచాలకులు డా.ఎ. శుభానంద్రావు, డా. బి. చెన్నకేశవరావు, ఆంగ్ల విభాగానికి నేతృత్వం వహిస్తున్న ఆచార్య డా. కె. నీలవేణి కూడా మాట్లాడుతూ తమ కళాశాలలో ఇంజినీరింగ్, హ్యుమానిటీస్ మధ్య చక్కని అనుసంధానంతో పరిశోధనలకు ఊతమిస్తున్న సంగతిని ప్రస్తావించారు.

# కార్వాన్ తాళ్ళగడ్డలోని కబడ్డీ స్టేడియంలో కొనసాగుతున్న శ్రీమడేల రాజస్వామి రెజ్లింగ్ పోటీలకు ఆటగాళ్ళనుంచి విశేష స్పందన




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః రజక కులస్థుల కుల గురువు అయిన శ్రీ మడేల రాజస్వామి పేరిట ఈనెల 21వ తేదినుంచి 23వ తేదివరకు శ్రీ మడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా రెండో రోజు అయిన బుధవారం కార్వాన్ తాళ్ళగ డ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో రెజ్లింగ్ పోటీలకు ఆటగాళ్ళనుంచి విశేష స్పందన వచ్చింది. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సోదరుడు ఏ.కృష్ణారెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్,బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ, టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాములు,సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,సీమల ఆశోక్ పహిల్వాన్,సి, నర్సింగ్ పహిల్వాన్,సదా పహిల్వాన్, సీమల వెంకటేష్ పహిల్వాన్, కట్టా లింగం పహిల్వాన్,రెజ్లింగ్ ఇంటర్నేషనల్ రెఫరీ కోచ్ అనిల్ మాన్, తెలంగాణ బి.సి.చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సీమల శంకర్ తదితరులు పాల్గొని లాంచనంగా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన విషయం తెలిసిందే. బుధవారం రోజు ఉదయం,సాయంత్రం వేళల్లో జరిగిన రెజ్లింగ్ పోటీలు తీవ్ర ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులందరిని నిర్వాహకులు సీమల ఆశోక్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి

## పుకార్లను నమ్మవద్దు – సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతీ కుటుంబానికి అందజేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం, ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రజల్లో పుట్టిస్తున్న పుకార్లను నమ్మకుండ ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు పథకాల అమలులో భాగంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు ప్రజల్లో పుట్టిస్తున్న అపోహాలను నివృత్తి చేయాలన్న తలంపుతో మంగళవారం తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి మాట్లాడుతూ అధికారులు రేషన్ కార్డు అలాగే ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేశారు. వారికి వచ్చాయి, మీకు రాలెదా అంటు కొందరు డివిజన్ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న విషయం నా దృష్టికి వచ్చింది. గతంలో దరకాస్తు చేసుకున్న వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి ఈ నెల 26న రేషన్ కార్డు అందజేయడం అలాగే కార్డు రాని వారు తిరిగి దరకాస్తు చేసుకొను అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీల ద్వార మీమీ సంక్షేమ పథకాల దరకాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరలో వాటి అమలుకు కృషి చేయడం జరుగుతుందని డివిజన్ ప్రజలకు సీఎన్.రెడ్డి హామీ ఇచ్చారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల అమలు చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సంబంధిత శాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకో వడంతో కొంత ఆలస్యం అవుతుందని పేర్కొంటు అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని సీఎన్.రెడ్డి ఉద్ఘాటించారు.

# రుణాలు, డిపోసిట్స్ గురించి కస్టమర్లకు వివరించిన బ్యాంకు సిబ్బంది



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ గ్రామీణ బ్యాంకు గాజులరామారం బ్యాంకు, హెచ్యుడబ్ల్యు సంయుక్తంగా కలిసి మెట్టుగానిగూడలో రోడ్ షో నిర్వహి ంచడం జరిగినది. ఇందులో భాగంగా బ్యాంకు సిబ్బంది రుణాలు, డిపోసిట్స్ గురించి కస్టమర్లకు వివరించడం జరిగినది. బ్యాంకు త్వరితగతిన సేవలు అందించబడతాయని వివరించడం జరిగినది. రోడ్ షో లో బ్యాంకు సిబ్బంది క్రాంతి కుమార్ ( ఏ ఎమ్ హెచ్, మోరగర్), రాజేశ్ కుమార్ (బ్యాంచ్ మేనేజరు), శ్రీదివ్య (బీఎం, సూరారం ), శ్రీధర్ బాబు, విద్యాసాగర్, సాయిశ్రీ (ఫీల్డ్ టిఫికేర్) పాల్గొన్నారు. కస్టమర్ల నుండి మంచి స్పందన వచ్చిందని వారు తెలిపారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో బుధవారం రూ 49 లక్షల ఖర్చుతో సీసీ రోడ్ పనులు ప్రారంభమైనాయి. ఈ పను లను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు ఫరూక్, వెంకటేష్, నరసింహరావు, సలీం, అజయ్, షబ్బీర్, కాలనీల ఫెడరేషన్ ప్రెసిడెం ట్ చుంకు శ్రీనివాస్, ఆఫీసర్స్ కాలనీ ప్రెసిడెం ట్ వంశీ మోహన్, న్యూసాయినాథాపురం ప్రెసిడెంట్ సత్యనారాయణ, కాలనీ మెంబర్స్ మురళీకృష్ణ, మద్ది వెంకటేష్, బాలాజీ, రమేష్ బాబు, అనిల్, రాజారెడ్డి, భాస్కర్ రావు, సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు.

# మెట్రోను డెబిల్‌పుర వరకు విస్తరించండి

## సానుకూలంగా స్పందించిన మెట్రో రైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: రెండు సంవత్సరాల అలుపెరగని పోరాటం మరియు ఆన్ లైన్ లో ఇరవై ఒక్క వేల సంతకాల సేకరణ ఫలితంగా మేడ్చల్ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా మెట్రో రైల్ అనుమతి మంజూరు చేస్తూ డీపీఆర్ సిద్ధం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోరిక మేరకు నిర్ణయించడం తెలిసిందే. ఈ సందర్భంగా, నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడు, లాస్య ఇన్ఫోటెక్ చైర్మన్ డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, మేడ్చల్ జిల్లా సాధన సమితి ప్రెసిడెంట్ పాతూరి సుధాకర్ రెడ్డి మరియు వారి బృందంతో కలిసి మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి మేడ్చల్ మెట్రో రైల్ మార్గం మరియు స్టేషన్స్ కోసం కొన్ని ముఖ్యమైన సూచనలను సలహాలను విన్నవించడం జరిగిందని తెలిపారు. డబిల్పూర్ మరియు మేడ్చల్ ప్రభుత్వ స్థలాలు ఉన్నందున మెట్రో రైల్ డిపో ఏర్పాటుకు సానుకూలంగా ఉంటుందని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మరియు బృందం అధికారులకు వివరించారు. సూచనలను స్వీకరించిన తరువాత ఎన్వీఎస్ రెడ్డి డీపీఆర్ తయారు చేస్తున్న ఉన్నత అధికారులను వెంటనే వారి కార్యాలయానికి పిలిపించి నార్త్ హైదరాబాద్ మెట్రో రైల్ సాధన సమితి సూచించిన సలహాల గురించి చర్చించడం జరిగిందని కొంపల్లి ఐటీ ఎంట్రిన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ తెలియజేశారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకొని ఎండీ ఎన్వీఎస్ రెడ్డి చాలా సానుకూలంగా స్పందించారని, వారి విలువైన సమయాన్ని మాకు కేటాయించారని, వెనువెంటనే ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం మరియు చర్చించడం జరిగిందని వెంకటేశ్వర్లు యాదవ్ సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా, ఫిబ్రవరి 20,2022 రోజున మెట్రో రైల్ ఫేజ్ 2 సర్వే జరిగిన కార్యక్రమంలో ఐటీ డిపార్ట్మెంట్ సీఆర్ఓ అమర్నాథ్ రెడ్డి సహకారంతో తను మేడ్చల్ మెట్రో రైల్ కోసం వినతిపత్రం సమర్పించినట్లు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుధాకర్ రెడ్డి ,కె .అవినాష్ చారి, నరేందర్ రజక, దొంతారా బోయిన సాయి కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


## అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి : శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : అభివృద్ధి అనేది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని సంఘం చైర్పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి. పోచంపల్లి 3వ వార్డులో సురక్ష మెడోస్లో రూ.10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను, అలాగే మాధవరావు నగర్ లో రూ.5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తో కలిసి పురపాలక సంఘం చైర్పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరిగిందని, ఈ అభివృద్ధికి సహకరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద, కౌన్సిలర్లు, కాలనీ అసోసియేషన్ సంఘాలు, ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట రంగయ్య, జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, కాలనీ ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు వేణుగౌడ్, యూత్వింగ్ ప్రెసిడెంట్ ఆనబోయిన శ్రీకాంత్ యాదవ్, నాయకులు అభి, శివగణేష్, శ్రీధర్, రాజు, శేఖర్, భూపతిరావు, నర్సింగ్ రావు, సాంబరాజు, వివిధ కాలనీ ప్రెసిడెంట్ కనకారావు, కాలనీ సభ్యులు భూపతిరావు, శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసాగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిరుపేదలకు ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి కొండంత ధైర్యాన్నిస్తుందని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన రూ.45,000 సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారుడైన మొహమ్మద్ నయుముద్దీన్ కు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలిచి ప్రాణాలను కాపాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల మధుసూదన్, నాయకులు కొండయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వకర్మ సొసైటీ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద బుధవారం శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ, శ్రీ విశ్వకర్మ సొసైటీ క్యాలెండర్ ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, ఆలయం చైర్మన్ కృష్ణమాచారి, ఆలయం అధ్యక్షులు శేఖర్ చారి, ఉపాధ్యక్షులు యాదగిరి చారి, లక్ష్మణ్ చారి, జనరల్ సెక్రెటరీ సంతోష్ చారి, ఆర్గనైజర్ అశోక్ చారి, బిల్లన్న తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సభలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి






నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11వ డివిజన్, రాజీవ్ గాంధీ నగర్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన వార్డు సభలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రాని వారికి ఇందిరమ్మ ఇల్లులు, రేషన్ కార్డులు అర్హులైన అందరికీ వస్తాయని తెలిపారు. అర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందేంతవరకు మళ్లీ మళ్లీ ఇదే ప్రక్రియ జరుగుతూనే ఉంటుందన్నారు. 15 సంవత్సరాలుగా మీరు పడిన బాధలు ఇక నుండి తొలగిపోతాయని, ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలు చేరువవుతాయని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ లీడర్ నగేష్ చారి, 11వ డివిజన్ అధ్యక్షులు ఏలూరి సత్య (నాని), 12వ డివిజన్ అధ్యక్షులు కృష్ణమరాజు, 14వ డివిజన్ అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, పంగా శ్రీనివాస్ రావు, వర్మ రాజు, ఎర్రోళ్ల విష్ణు, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్, ఫరీద్, షకీల్, అలీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజును కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## పివి శ్రీ రమణకు అంబాల శుభాకాంక్షలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అందరివాడు పీవీ శ్రీ రమణ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అంబాల మహేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పివి శ్రీ రమణ జన్మదిన సందర్భంగా పార్టీలకు, కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పీవీ శ్రీ రమణకు పూలమాలలు వేసి ఒకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంబాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ పీవీ శ్రీ రమణ అందరు నచ్చే నాయకుడని ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాములు, జర్నలిస్టులు నామాల శ్రీధర్, నామాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ స్నాచర్‌ను అరెస్టు చేసిన సుల్తాన్‌బజార్ పోలీసులు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః జల్సాలకు అలవాటుపడి,క్యాంటీన్‌లో పనిచేస్తున్న ఓ నిందితుడు డబ్బులకోసం ఏకంగా బైక్‌ను చోరిచేయడమేగాక, కోటక్ బ్యాంకు ఏ.టి.ఎం.మిషన్‌ను ధ్వంసంచేసి,డబ్బులను చోరీచేసి తప్పించుకున్న నిందితుడిని సుల్తాన్‌బజార్ పోలీసులు అరెస్టు చేసి,రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాసాచారి తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....సుల్తాన్‌బజార్‌కు చెందిన గౌతం రాజేష్ (29),వైజాగ్‌లోని కె.జి.హెచ్. ఆసుపత్రిలో క్యాంటీన్‌లో పనిచేస్తుండేవాడు. ఇతను అన్ని రకాల దురఅలవాట్లకు బానిసై, డబ్బులకోసం ఏకంగా మొబైల్ ఫోన్‌తోపాటు కోటక్ బ్యాంకుకు చెందిన ఓ ఏ.టి.ఎం.ను ధ్వంసం చేసి,డబ్బులను తస్కరించి పరారీ అయ్యాడ న్నారు. పార్కింగ్ చేసిన బైక్‌ను గుట్టుచప్పుడు కాకుండా తస్కరించి, పరారీ అయ్యాడని,బైక్‌ను పోగొట్టుకున్న బాధితుడు మల్లంపూడి రాంభూపాల్ చౌదరీ తమ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, ఫిర్యాదును అందుకుని తమ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకుని,అరెస్టుచేసి,అతనివద్దనుంచి స్పెండర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. శంకర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఆధ్వర్యంలో ఏ.ఎస్.ఐ.బి. సురేందర్‌రెడితోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంట్లోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన బోయిన్‌పల్లి పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తాళాలు వేసిన ఇళ్ళను టార్గెట్‌గా చేసుకుని,పగలు బస్తీల్లో రెక్కీ నిర్వహించి, అర్ధరాత్రిపూట ఇంటి తాళాలు విరగ్గొటి ఇంట్లోకి చొర బడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను బోయిన్‌పల్లి పట్టుకుని,వారివద్దనుంచి రూ.4,60,000ల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....జీడిమెట్ల షాపూర్‌నగర్‌కు చెందిన జిజెన్ అలియాస్ నాగపల్ల కిశోర్‌కుమార్(21),ఓల్డ్ బోయిన్‌పల్లిలోని హస్మత్‌పేట్‌కు చెందిన చిట్టారి భరత్ (21),స్నేహితులు వీరిద్దరు జల్సాలకు అలవాటుపడి,పగలు కాలనీల్లో తిరుగుతూ,ఇళ్ళకు తాళాలు వేసిన వాటిని టార్గెట్‌గా చేసుకుని,అర్ధరాత్రి పూట ఇంటి వెనుక కిటీకిల ఊచలు విరగ్గొటి,అవసరమైతే ఇంటి తాళాలు విరగ్గొట్టి ఇంట్లోకివెళ్ళి దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారని డి.సి.పి. తెలిపారు. గతంలోకూడ వీరిద్దరుకల్సి పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇళ్ళలో చోరీలకు పాల్పడిన కేసులు నమోదు అయినట్లు ఆమె పేర్కొన్నారు. అదనపు డి.సి.పి.పి. ఆశోక్,ఆదేశాలమేరకు ఏ.సి.పి.పి. గోపాలకృష్ణమూర్తి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మినారాయణరెడ్డి,డి.ఐ. వి. సర్దార్ నాయక్, ఆధ్వర్యంలో ,డి.ఎస్.ఐ. డి.తుల్జారాంల క్రైమ్ బృందం పోలీసులు కేసును సీరియస్‌గా




తీసుకుని,కాలనీల్లోనున్న సి.సి.కెమెరాల సి.సి.టి.వి. ఫుటేజీల ఆధారంగా ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.4,60,000 విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని,వారిద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్‌చేత వారికి తగిన రివార్డులను అందజేసేందుకు సిఫారసు చేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు.

## సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి జోనల్ కన్వర్జెన్స్ మీటింగ్ – రవికిరణ్ జోనల్ కమిషనర్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: సికింద్రాబాద్ జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్ ఆధ్వర్యంలో జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్, ఎస్ సి బి, హెచ్‌ఎండబ్ల్యుఎస్‌ఎస్బి, టీజీఎస్పీడీసీఎల్, ప్రాజెక్ట్స్ వంటి అన్ని లైన్ డిపార్ట్మెంట్ హెడ్లులు, హోడ్లాతో జోనల్ కన్వర్జెన్స్ మీటింగ్ బుధవారం సాయంత్రం జిహెచ్‌ఎంసి జోనల్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించడం జరిగింది. సమావేశంలో కొన్ని కీలక అంశాలపై చర్చించారు. ప్యాట్నీ, సంగీత్ మరియు వై ఎం సి ఏ జంక్షన్లో స్టాప్ లైన్స్ లేన్ మార్కింగ్ మరియు జీబ్రా క్రాసింగ్ చేయించాలి. మయూర్ మార్గ్ చెట్టు పునఃస్థాపన చేయాలి. వివిధల ప్రదేశంలో డైరెక్షన్స్ మరియు యు టర్న్ సంకేతాల కోసం అంచనాలు తయారు చేయాలి. వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయాలి. గాంధీ ఆసుపత్రికి సమీపంలో మురుగునీటి మ్యాన్హోల్ దగ్గర పడేసిన చెత్తను వెంటనే తొలగించాలి. రోడ్డు మరియు ఫుట్ పాట్లు విస్తరణ చేయాలి. పారిశుధ్యంపై మెరుగుదల తేవాలి. ఈ సమావేశంలో రాహుల్ హెగ్డే, డిసిపి (ట్రాఫిక్), పల్లవి, జాయింట్ సీఈఓ ఎస్సిబి, రత్నాకర్ సూపరింటెండెంట్ ఇంజనీర్, రఘునందన్ సిటీ ప్లానర్, ఫణి కుమార్ సీసీపీ ఎస్సీబీ, రోహిణి ఈఈ (ప్రాజెక్టు), జోన్లోని అన్ని డిప్యూటీ కమిషనర్లు, అన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అన్ని ఏఎంఓహెచ్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్బి సిబ్బందిలు మరియు టీజీఎస్పీడీసీఎల్ సిబ్బందిలు పాల్గొని చర్చించారు.

# కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ప్రజాల సౌకర్యం మేరకే కమ్యూనిటీ హాల్ నిర్మాణం – మాగంటి గోపీనాథ్




ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. శుభకార్యాల నిర్వాహనకు పేద ప్రజలు ఇబ్బందులు పడవద్దన్న మంచి ఆలోచనతో అవకాశం ఉన్న ప్రతీ బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు, జూబీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రేంనగర్ బస్తీలో 32 లక్షల నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు మాగంటి గోపీనాథ్ బుదవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో నివసిస్తున్న అత్యఅధిక శాతం పేద కుటుంబాలకు వారు నిర్వహించాల్సిన శుభాకార్యాలు, వివాహాలకు లక్షల రూపాయలు ఖుర్చు పెట్టాల్సిన సమస్యకు పరిష్కారాం చూపలన్న సంకల్పముతో అవకాశం ఉన్న ప్రతీ డివిజన్‌లో మల్టీలెవల్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అలాగే బస్తీలలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సర్కిల్ 19 డీఈ రాంచందర్ రాజు, ఆ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , కాంట్రాక్టర్ కోటి, నేతలు జావిద్, కృష్ణ , రఘు, తుకారాం, మహేందర్, శివ, అహ్మద్, శ్రీకాంత్, బాలకృష్ణ, గోపి, కిషన్, రాంచందర్, అశోక్, రాజు, స్వరూప, కళ్యాణి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ రాకెట్ ముఠాను పట్టుకుని కఠినంగా శిక్షించాలి

### –ఐ.ఎం.ఏ. రాష్ట్ర అధ్యక్షులు డి. ద్వారకానాథరెడ్డి–సెక్రెటరి వి. ఆశోక్....

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : పేదరికాన్ని అడ్డు పెట్టుకుని అమాయకుల కిడ్నీలను మార్పిడికి పాల్పడుతున్న ముఠాలను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథరెడ్డి, కార్యదర్శి వి. ఆశోక్‌లు ఓ ప్రకటనలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నగరంలోని అలకనంద ఆసుపత్రిలో మంగళవారం కిడ్నీల దానానికి వచ్చిన బాధితుల్ని కిడ్నీల మార్పిడికి వచ్చిన రోగులను, ఆసుపత్రి యజమాని సుమంత్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ప్రజలను,వైద్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. సాధారణంగా కిడ్నీ మార్పిడి,అవసరమైన జీవన్‌దాన్,ప్రభుత్వానికి సంబంధించిన నోట్టో(లోను,కిడ్నీ మార్పిడిచేసే హాస్పిటల్ ఆన్‌లైన్ పేర్లను నమోదు చేసుకోవల్సి వస్తుందన్నారు. ఏలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా అనధికారికంగా డబ్బుకు ఆశపడి కిడ్నీ మార్పిడికి ప్రయత్నించడం చాలా దుర్మార్గమైన చర్యఅని వారు వర్ణించారు. అక్రమంగా కిడ్నీల మార్పిడికి పాల్పడిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కారుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి అవయవ మార్పిడి పనుల్లో భాగస్వామ్యం అయిన డాక్టర్లనుకూడా కఠినంగా ప్రభుత్వం శిక్షించాలని వారు కోరారు.

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృాఎష్ణ సాయికాలనీ,బాల సరస్వతి నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా కాలనీలలో అభివృాఎద్ధి పనులను, అపరిష్కృాఎతంగా ఉన్న స్థానిక సమస్యలను పరిశీలించారు. నూతంగా వేస్తున్న హైటెన్షన్ లైన్ ప్రజలకు ఇబ్బంది లేకుండా వేసే విధంగా కార్పొరేటర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే నాలా డిసిల్టింగ్ పనులపై అధికారులతో చర్చించారు. తదుపరి పారిశుద్ధ్యం సమస్యలపై కార్పొరేటర్ దృాఎష్టి సారించారు. కాలనీలోని ప్రతి ఇంటిలోని చెత్తను, స్వచ్ఛ ఆటోకార్మికులకు అందచేయాలని సూచనలు చేశారు. ప్రతి రోజు ఉదయమే పారిశుద్ధ్య సిబ్బంది కాలనీలోని ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేలా ఏఎంఓహెచ్ మంజుల తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాడైపోయిన మాన్ హోల్స్ మరమ్మతు చేయాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్, ఇంజనీరింగ్ ఏఈ నవీన్,ప్రణయ్, రాములు, రాజేందర్, పిచ్చయ్య, ఆవుల వినోద్ యాదవ్, సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోమొబైల్ వాహనాలను తస్కరించిన నిందితులను అరెస్టు చేసిన ముషీరాబాద్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆటో మొబైల్ వాహనాలను తస్కరించిన ఓ నిందితుడిని ముషీరాబాద్ పోలీసులు అరెస్టుచేసి,అతనివద్దనుంచి తొమ్మిది ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష యాదవ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.....న్యూ బోయిగూడ ఐ.డి.హెచ్.కాలనీకిచెందిన ఆటో డ్రైవర్ డగెల్ల హరికృష్ణ (29) పార్క్ చేసిన ద్విచక్రవాహనాన్ని చాకచక్యంగా తస్కరించి,పరారీ అయిన నిందితుడిని తమ పోలీసులు సి.సి.కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకుని, అతనివద్దనుంచి 9 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని,అరెస్టుచేసి, రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ కేసును అదనపు డి.సి.పి. బి. ఆనంద్ కుమార్ ఆదేశాలమేరకు,చిక్కడపల్లి డివిజన్ ఏ.సి.పి.ఎల్. రమేష్‌కుమార్ పర్యవేక్షణలో,ఇన్‌స్పెక్టర్ జి. రాంబాబు ఆధ్వర్యంలో డి.ఐ. మహ్మద్ నదీమ్ హుస్సేన్,ఎస్.ఐ. వై. చలపతిరెడ్డి,క్రైమ్ టీమ్ కె.కిశోర్,జి. సాయి కుమార్, ఎం.ప్రకాష్,బి. కార్తిక్, సి. దిలీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.